

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# 30న సినీ సంగీత విభావరి

**నెల్లూరు, మే28, ప్రభాతవార్త** శనివారం సాయంత్రం నెల్లూరు మిని టౌన్ హాల్ నందు సినీ సంగీత విభావరి జరుపుతున్నట్లు సృజన సాహిత్య, సాంస్క ృతిక వేదిక అధ్యక్షులు దగ్గుపాటి రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.. దివంగత తెలుగు చలనచిత్ర అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, కృష్ణ ల జయంతుల నేపథ్యంలో ఈ కార్యక్రమం జరుపుతున్నామన్నారు. పేరు ప్రఖ్యాతులు గల గాయనీ గాయకులు పాల్గొని ఆ ఇద్దరు నటులు నటించిన చిత్రాల నుండి ఎంపిక చేసిన మధుర గీతాలను వీనుల విందుగా ఆలపించి అందరిని అలరింప జేయుదురని,వివిధ రంగాల ప్రముఖులు ముఖ్య అతిధులుగా విచ్చేయుదురని పేర్కొన్నారు. కావున సంగీత ప్రియులు, ఎన్టీఆర్ కృష్ణ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం ను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మే 28, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 48.556టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 3800 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.134మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. ఒక ప్రభంజనం

**- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



**నెల్లూరు, మే28, ప్రభాతవార్త-వైద్యం** తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన పురుపురుషుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి వేడుకలలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డిలతో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటి చెప్పిన గొప్ప మహనీయులు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ వల్లె తెలుగు వారికి గౌరవం దక్కిందన్నారు. ఇంతటి గౌరవం దక్కడానికి ఎన్టీ రామారావు చేసిన పుణ్యమే అన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రభంజనం సృష్టించి, అధికారాన్ని కైవసం చేసుకుని, ప్రజాస్వామ్య చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖించారన్నారు. నేడు దిగ్విజయంగా జరుపుకుంటున్న మహానాడు వారు మొదలు పెట్టిందే అన్నారు. తెలుగుదేశం పార్టీకి సాంప్రదాయాలు క్రమశిక్షణ ఎన్టీఆర్ నుంచి వచ్చినవేనన్నారు. రూ.2లకే కిలోల బియ్యం పథకంతో పేదవాడి ఆకలి తీర్చిన మనుభావుడు అన్నారు. ఎన్టీఆర్ జయంతి జరుపుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. ఈ వేడుకలలో నెల్లూరు కార్పొరేటర్ నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో సెమీ మహానాడు

## సూపర్ సక్సెస్ క్యాడర్ లో నూతనోత్సాహం



**నెల్లూరు, మే28, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు సిటీ లో రెండురోజుల పాటు నిర్వహించిన హైబ్రిడ్ మహానాడును పసుపు సైన్యం సూపర్ సక్సెస్ చేసింది.నియోజకవర్గ వ్యాప్తంగా 14 క్లస్టర్ లలో పసుపు పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.డివిజన్లలో తోరణాలు, టీడీపీ జెండాల రెపరెపలతో సింహపురిని పసుపుమయం చేశారు.క్లస్టర్లలో పండుగ వాతావరణాన్ని నింపారు.తెలుగు తమ్ముళ్ల పసుపు చొక్కాలు, తెలుగు మహిళలు పసుపు చీరలు ధరించి పార్టీ సభ్యత్వ కార్డులతో తరలివచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీరామారావు చిత్రపటాలకు,విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంబరాల్లో పాలుపంచుకున్నారు. జై టీడీపీ,జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తించారు. రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనలను తూచా తప్పక పాటించిన నేతలు వర్చువల్ మహానాడు వీక్షణకు వచ్చిన పార్టీ కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.ఎండల తీవ్రత దృష్ట్యా ఏసీ ఫంక్షన్ హాల్స్ లో భారీ ఎల్ఈడీ లు ఏర్పాటు చేసారు.రెండు రోజుల్లో మహానాడుకు హాజరైన వేలాది మంది పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,పొలిట్ బ్యూరో సభ్యులు,ఇతర అగ్రనేతల ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎదుర్కొన్న కష్టనష్టాలు, విజయగాథలు,ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలనపై వక్తల ఉపన్యాసాలు కార్యకర్తల్లో నయా జోష్ నింపాయి.రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషిచేసేలా కార్యోన్ముఖులను చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్ మహానాడు నిర్వహించాలని పార్టీ తీసుకున్న అసాధారణ నిర్ణయానికి అనుగుణంగా అడుగులు వేసిన తెలుగు తమ్ముళ్లు చరిత్రలో తొలిసారి నిర్వహించిన హైబ్రిడ్ మహానాడును సక్సెస్ చేసి తమ సత్తా చాటారు. పార్టీకి ఉన్న సాంకేతిక సామర్థ్యాన్ని, బలాన్ని, సంఘటిత శక్తిని చాటి చెప్పారు.మహానాడుకు వచ్చిన విశేష స్పందన పట్ల మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు.విజయవంతానికి కృషిచేసిన క్లస్టర్,కో క్లస్టర్ లు,ప్రెసిడెంట్లు,కార్పొరేటర్లు,సిటీ పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు.

# చిరంజీవి, పవన్ కళ్యాణ్‌లను దూషించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా

**మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి**



**కావలి, మే 28 ప్రభాతవార్త :** తనపై విడుదల చేసిన ఆడియోలు, వీడియోలు నిజమైనవే అయితే అందులో తాను మాజీ ఎంపి చిరంజీవి, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌లపై అసత్య ప్రచారాలు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రెండు రోజులుగా కొంతమది జనసేకు చెందిన చోటా నాయకులు ఉద్దేశపూర్వకంగా ఫేక్ ఆడియోలు, మార్ఫింగ్ వీడియోలు సృష్టించి తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నాయకులతో కలిసి గురువారం కావలి డిఎస్‌పి వివి.రమణకుమార్‌ను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన నియోజకవర్గ ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కొంతమంది జనసేనకు చెందిన చోటా నాయకులు పేక్ ఆడియాలు సృష్టించి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై తమ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఫేక్ ప్రచారాలకు పాల్పడుతున్న వారి పేర్లతో సహా డిఎస్‌పికి తెలిపామన్నారు. దీంత తన ఇంటిని ముట్టడిస్తామని కొంతమంది జనసేన నాయకులు పిలుపునివ్వడం భాదాకరమని తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడ ేది లేదన్నారు. ఇలాంటి ఫేక్ వీడియోలకు పాల్పడు తున్నవారిపై పోలీసులు కఠినచ ర్యలు తీసుకో వాల ని కోరారు. ఇలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని తెలిపారు. పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**- మహానేతకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఘన నివాళి**



**వింజమూరు, మే28, ప్రభాతవార్త** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు వింజమూరులో ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఆంధ్రప్రదేశ్ కే కాకుండా దేశానికి ఒక లెజెండ్ అని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ సినిమాల్లో రాజకీయాల్లోనూ ట్రెండ్‌ను అనుసరించలేదని, తానే కొత్త ట్రెండ్‌ను సృష్టించారని అన్నారు. సమాజమే దేవాలయం–ప్రజలే దేవుళ్ల అనే ఎన్టీఆర్ భావజాలమే నేటికి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంగా కొనసాగుతోందని అన్నారు. సంక్షేమ పాలనకు మారుపేరుగా నిలిచిన ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం, వృద్ధాప్య పెన్షన్లు, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, పటేల్– పట్వారీ వ్యవస్థ రద్దు, సాగునీటి ప్రాజెక్టులనిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రహదారుల అభివృద్ధి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు. అదే విధంగా మహిళాసాధికారతకు ఎన్టీఆర్ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడం, మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తెలుసుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చివరగా ఆ యుగ పురుషుడు, మహానేత ఎన్టీఆర్‌కు మరోసారి ఘన నివాళులర్పిస్తూ ఆయన ఆశయాలు సాధనకు తెలుగుదేశం పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నాయకుడు నారాలోకేష్ ఆధ్వర్యంలో పార్టీ కోసం కట్టుబడి పని చేస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీపీ వనిపెంట హైమావతి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, పాములపాటి మాల్యాద్రి నాయుడు, చాట్ల కృష్ణారెడ్డి, కరణం శ్రీనివాస నాయుడు, చిలకల వెంకటరెడ్డి, గాలి నరసప్ప నాయుడు, భూమిరెడ్డి నరసింహారెడ్డి, భూమిరెడ్డి పెంచల్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్‌టిఆర్

**ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే**



**కావలి, మే 28 ప్రభాతవార్త :** తెలుగు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కొనియాడారు. ఎన్‌టిఆర్ 103వ జయంతి సందర్భంగా స్థానిక సెల్ఫీ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నిశాళులర్పించి పార్టీ నాయకులతో కలసి టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పి గొప్ప నాయకుడని పేర్కొన్నారు. రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించి సామాన్య ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతో టిడిపిని స్థాపించారని తెలిపారు. పేదల సంక్షేమం, మహిళల గౌరవం, రైతుల అభ్యున్నతి కోసం ఎన్‌టిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. రెండు రుపాయలకే కిలోబియ్యం పథకం మహిళలకు ఆస్థిహక్కులు,పేదల సంక్షేమం కార్యక్రమాలు వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో ఎన్‌టిఆర్ ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఎన్‌టిఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెలుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి నారాలోకేష్ యువతకుస్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త ఎన్‌టిఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునికత ఆధ్యాత్మికత ఆనంద ఆంధ్రప్రదేశ్

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**




**నెల్లూరు, మే28, ప్రభాతవార్త** రాష్ట్రం అధునికత వైపు పరుగులు తీయాలి ఆధ్యాత్మికతలోని ఆనందాన్ని ప్రతి కుటుంబం అనుభవించాలనేది చంద్రబాబు నాయుడు ఆకాంక్ష ఆంధ్రప్రదేశ్ అనేది కేవలం ఒక రాష్ట్రం కాదు అది భారతీయ ఆత్మకు దక్షిణ ద్వారం. అభివృద్ధి అంటే కేవలం సంపద కాదు.. ధర్మంతో కూడిన సమృద్ధి.. శక్తితో కూడిన శాంతి.. విజ్ఞానంతో కూడిన వినయం.కేవలం ఆర్థిక ప్రగతి అయితే సమాజం యంత్రంలా మారుతుంది.. కేవలం ఆధ్యాత్మికతే లక్ష్యమైతే.. ప్రపంచ పోటీలో మనం వెనుక పడటం. నేడు ప్రపంచం వేగంగా మారుతుంది.. సాంకేతికత విప్లవం మానవ జీవితాన్ని మారుస్తుంది. ఏఐ, డిజిటల్ గవర్నెర్స్, గ్లోబల్ మార్కెట్‌లు మన భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయి. అధునికత, ఆధ్యాత్మికత, ఆనంద ఆంధ్రప్రదేశ్‌ను కేవలం అభివృద్ధి దృక్పదంలా కాకుండా భారతీయ నాగరీకతను అధునిక యుగంలో పునర్వికించే దార్శనిక యజ్ఞం. మన వేదాలు సత్యమేవ జయతే అని చెప్పాయి.. అదే సత్యం పరిపాలనలో పారదర్శకంగా ఉండాలి. అదే ధర్మం రాజకీయాల్లో నైతికతల మారాలి. మన రాష్ట్రంలో నిర్మాణంలో మతసామరస్యం, సామాజిక న్యాయం, మహిళ గౌరవం, యువత సాధికారికత, రైతు సంక్షేమం, ప్రకృతి సంరక్షణ అని సమానంగా ప్రాధాన్యత పొందాలనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావన. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో యువ నాయకులు నారా లోకేష్ సహకారంలో రాష్ట్ర భవిష్యత్తు తరాలకు మంచి చేస్తుంది.

## ఘనంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో మహానాడు

**- మొత్తం 14 క్లస్టర్లలో మహానాడు**
**- అన్ని క్లస్టర్లను పరిశీలించిన ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్**
**- తండ్రికి తగ్గ తనయుడే కాదు, తండ్రిని మించిన తనయుడిగా నారా లోకేష్ నిలిచారు**
**- ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్**



**నెల్లూరు, మే28, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగర నియోజకవర్గంలోని మొత్తం 14 క్లస్టర్లలో హైబ్రిడ్ మహానాడు ఘనంగా నిర్వహించారు. అన్ని క్లస్టర్లలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. వర్చువల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు.

అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షులు, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన తీర్మానం చారిత్రాత్మకమని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. మహిళల సాధికారత దిశగా తీసుకున్న ఈ తీర్మానాన్ని హర్షాతిరేకంతో స్వాగతిస్తున్నామని తెలిపారు. శతాబ్దాలుగా కుటుంబ బాధ్యతలు మోస్తూ తమ కలలను త్యాగం చేసిన మహిళలకు ఈ తీర్మానం కొత్త ఆశను నింపుతుందన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే కుటుంబాలు, సమాజం బలపడుతాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గంలోనే సంస్కరణలకు శ్రీకారం చుడుతూ నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశను చూపిస్తున్నాయని తెలిపారు. సంస్కరణల విషయంలో తండ్రికి తగ్గ తనయుడిగానే కాకుండా తండ్రికి మించిన తనయుడిగా మంత్రి నారా లోకేష్ నిలిచారని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.

## గృహ గణన సర్వే పూర్తి చేయాలి కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మే 28 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంసథ కమిషనర్,ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్ వైఓ.నందన్ నగరంలో జరుగుతున్న గృహ గణన సర్వే గురించి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సూపర్‌వైజర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ సర్వే సిబ్బందితో మాట్లాడుతూ ఆంకా సర్వే పూర్తి చేయుటకు కేవలం రెండు రోజులు మాత్రమే వ్యవధి ఉందని నగరంలో సర్వే పూర్తి చేయాల్సిన డోర్ లాకులు, ఖాళీగా నమోదుచేసిన ఇళ్ళు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సర్వే పూర్తి చేయాలని సర్వే సిబ్బందిని ఉద్దేశించి ఆదేశించారు. అలాగే సర్వే నిర్వహించు సమయంలో ఎన్యుమరేటర్లు సూపర్‌వైజర్లు విధిగా వారికి అందజేసిన ఐడెంటిఫికేషన్ కార్డులు విధిగా ధరించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో సిటీ సెన్సాస్ ఆఫీసర్ హిమబిందు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కి భారతరత్న ఇవ్వాలి

**మహానాడులో ఏకగ్రీవ తీర్మానం**





**బుచ్చి మే 28 ప్రభాతవార్త** రెండు రోజులు నుండి జరుగుతన్న మహానాడు వర్చువల్ కార్యక్రమంలో రెండోవరోజు ఎన్‌టిఆర్ జయంతి పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్‌టిఆర్‌కి భారతరత్న ఇవ్వాలని తీర్మానించడంతో మహానాడు ఏకగ్రీవంగా ఎన్‌టిఆర్‌కి భారతరత్న ఇవ్వాలని తీర్మానించారు. రెండో రోజు మహానాడులో పలు తీర్మానాలను తీర్మానించడం జరిగింది. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్,మంత్రుల ప్రసంగాలతో మహానాడు అట్టహసంగా జరిగింది. బుచ్చిరెడ్డిపాళెంలో పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు టౌన్ గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా,మురళీ,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,పఠాన్ మహబూబాషా, కౌన్సిలర్లు రహమత్, నాయకులు వింజం మహేష్‌నాయుడు, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, మైనార్టీనాయకులు షబ్బీర్, ఫర్వీనా, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలను పర్యవేక్షించారు. అలాగే కెఎల్‌ఆర్ కళ్యాణ మండపంలో. సీనియర్ నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, రూరల్ అధ్యక్షులు జగదీష్, నాయకులు శేషయ్య,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, నాగమాంబపురం నాయకులు వల్లూరు రాఘవరెడ్డి, తమ్మిరెడ్డిమల్లికార్జున, రైతు విభాగం నాయకులు అమర్‌నాద్‌రెడ్డి పాల్గొన్నారు. క్లస్టర్ 2 పరిధిలో ఎస్ఎస్ కళ్యాణ మండపంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి , వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎంవి శేషయ్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు,క్లస్టర్ ఇంచార్జి ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి,మహిళా నాయకులు పుట్టా లక్ష్మీకాంతమ్మ, కోటంరెడ్డి లలితారెడ్డి, తాళ్ళ వైష్ణవి, శ్రీదేవి ,దశరద్,వల్లూరు శ్రీనివాసులు, దుగ్గిశెట్టి హరినాద్,తాళ్ళ నరసింహస్వామి, టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ టీని గుర్తించేందుకు ప్రజలకు అవగాహన అవసరం

**నెల్లూరు,మే 28 ప్రభాతవార్త విద్య :** ప్రపంచంలోనే అత్యంత ఎకువగా సేవించే పానీయాల్లో ద్వితీయ స్థానంలో కొనసాగుతున్న టీ లో అనేక రకాలుగా కల్తీ జరుగుతుందని, దీనిని గుర్తించేందుకు ప్రజలందరికి అవగాహన తప్పక ఉండాలని టీ బోర్డు అధికారులు పేర్కొన్నారు. గురువారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతు టీ బోర్డు ఆఫ్ ఇండియా జారీ చేసిన హెచ్చరికల ప్రకారం మార్కెట్‌లో కొన్ని కొన్ని ప్రాంతాల్లో రసాయన, రంగులు కలిపిన టీలు అందు బాటులోకి వచ్చాయన్నారు.టీ ఆకు రుచిని, బరువును పెంచేందుకు నాణ్యతా యోగ్యంకాని వస్తువులను వినియోగించటం కల్తీ చేయటమేనాన్నరు. నాసిరకం తేయాకును ఉత్తమమైన తేయాకులాగా కనిపించేదుకు బిస్మార్క్ బ్రౌన్, పొటాషియం బ్లూ, పసుపు, ఇండిగో, ప్లంబాగో వంటి అదనపు రంగులను కలిసి కల్తీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి జోడింపులకు ఎటువంటి అనుమతి లేదని, దీనిని ప్రమాద కర స్థాయిలో అక్రమార్కులు విక్రయిస్తున్నారన్నారు. దీనిని గుర్తించి నివారించేందుకు వినియోగదారులు చల్లని నీటి పరీక్షను నిర్వహించి తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు కల్తీ టీ పై అవగాహన కలిగిఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో మహిళలే మహారాణులు



**ఆత్మకూరు,మే28,ప్రభాతవార్త:**తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమాన్ని రెండవరోజు గురువారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్‌గార్డెన్స్ లో ఆనం లీలా కైవల్యారెడ్డి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. మొదటగా తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆనందోత్సాహాల మధ్య కేక్‌కట్‌చేసి నిర్వహించారు.ఈసందర్భంగా ఆనం లీలా కైవల్యారెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన మహనీయుడు, సమాజమే దేవాలయంగా నమ్మి తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో మహానాడు విజయవంతంలో కీకల భూమికను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తనయ ఆనం లీలా కైవల్యారెడ్డి పోషించారని, మంత్రి ఆనం మార్గదర్శకత్వంలో మహానాడు ఏర్పాట్లను సమన్వయం చేస్తూ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని లీలా కైవల్యారెడ్డి నింపారని మహానాడు ప్రారంభానికి పదిరోజుల ముందే గ్రామ గ్రామాన పర్యటిస్తూ తెలుగుదేశం కార్యకర్తలను చైతన్యపరచి మహానాడు విజయవంతంలో కీలకపాత్ర పోషించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175నియోజకవర్గాల్లో నిర్వహించిన మహానాడులో ఆత్మకూరుకు 3వ స్థానం రావడంలో ఆమె ప్రత్యేక కృషి ఉందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రతి క్లస్టర్ వద్ద ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తూ కార్యకర్తల్లో ధైర్యం, ఉత్సాహం నింపుతూ తండ్రి బాటలో ముందుకు సాగుతున్నారన్నారు.తండ్రి తగ్గ కుమార్తె అంటూ కైవల్యారెడ్డిని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే మహిళలకు అగ్రతాంబూలం అందించిన మహానేత ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువత నేత లోకేష్ కాగా మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తూ వారిని నాయకత్వ స్థాయికి తీసుకెళ్ళిన పార్టీగా తెలుగుదేశంకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. యువత ,మహిళలకు మరింత ప్రాధాన్యతనిస్తూ కొత్త తరానికి స్ఫూర్తిగా టిడిపి నాయకత్వం నిలుస్తుందని,నారా లోకేష్ స్ఫూర్తితో యువనాయకులు,ఆడపడుచులు పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని,యువ రక్తంతో మరింత బలపడిన తెలుగు దేశం పార్టీ మహానాడు విజయోత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతన జోష్ వచ్చిందన్నారు. మహిళల భాగస్వామ్యమే పార్టీ బలమని మరోసారి ఆత్మకూరు మహానాడు చాటి చెప్పిందన్నారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## త్యాగం సేవా బావానికి ప్రతీక బక్రీద్ పర్వదినం
## ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**కావలి, మే 28 ప్రభాతవార్త :** త్యాగం, సేవాభావం, సోదర భావానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగ సమాజంలో ప్రేమ ఐక్యత సామరస్యాన్ని పెంపొందిస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జెండా చెట్టు వద్ద ఉన్న మసీదులో గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదుకు చేరుకున్న ఎమ్మెల్యేకు ముస్లిం మత పెద్దలు,స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో జరుపుకోవడం భారతీయ సంస్కృతికి గొప్ప నిదర్శనమని తెలిపారు. ముస్లిం మైనార్టీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని విద్య,ఉపాధి స్వయం ఉపాధి రంగాల్లో మరింత ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం పెద్దలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతూ బక్రీద్ రోజున ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముసిలం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అల్లూరులో డిజిటల్ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్లూరు, మే 28 ప్రభాతవార్త :** అల్లూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలోని 11వ క్లస్టర్ మరియు డివిజన్ కళ్యాణ మండపంలో 12 క్లస్టర్లలో నిర్వహించిన డిజిటల్ మహానాడులో గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జయంతి బాబులు పాల్గొన్నారు. డిజిటల్ మహానాడులో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి నిర్వహిస్తున్న మహానాడు నాయకులు, కార్యకర్తలకు పెద్ద పండుగ లాంటిది అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాల మేరకు పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిజిటల్ మహానాడు విజయవంతంగా నిర్వహించడం ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమైందని తెలిపారు. మహానుభావుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీలో ఎంతోమంది నాయకులు క్రమశిక్షణతో ఉన్నత స్థానాలు అధిరోహించారని దేశంలో ఏ పార్టీకి లేని విధంగా టిడిపికి కోటి మందికి పైగా సభ్యత్వం కలిగిన కార్యకర్తలు ఉండడం ఒక చరిత్ర అని నాయకుల మధ్య ఎన్ని విభేదాలు ఉన్నా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కలసి పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా వడివడిగా అడుగులు వేస్తుందన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులరెడ్డి, రేబాల శంకర్‌రెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి క్రిష్ణచైతన్య, సామంతుల పరంధామరెడ్డి, మేడా క్రిష్ణారెడ్డి, సామంతుల కిరణ్‌కుమార్‌రెడ్డి, కలికి చంద్రశేఖర్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుమల్లి శ్రీనివాసులురెడ్డి, మేడ శ్రీనివాసులురెడ్డి, సాని హరీష్ కుమార్‌రెడ్డి, ఎస్‌కె ఇస్మాయిల్ బాష నరేశ్‌బాబు, ఖదీర్ కావలి జగన్, సిహెచ్.రాజశేఖర్‌బాబు, పుట్టయ్య కాకాసాని వెంకటేశ్వర్లు, ఆట తిరుమల, అంబటి రాజేంద్ర, ఏండేటి హరిక్రిష్ణ, రుద్రయ్య, వాగంటి రామక్రిష్ణ, పాశం దయాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండోవరోజు ఘనంగా మహానాడు సంబరాలు



**మనుబోలు మే 28 ప్రభాతవార్త :** వాడవాడల ఘనంగా మహానాడు వేడుకలు నిర్వహిస్తున్నామని సర్వేపల్లి నియోజకవర్గం టిడిపి కన్వీనర్ సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఎన్‌టిఆర్ జయంతిని పురస్కరించుకొని మను బోలు మరియు మడమనూరులో జరుగుతున్న మహానాడులో సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోమి రెడ్డి శృతిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతు ఎన్‌టి రామారావు కుటుంబంతో తమ కుటుంబానికి మూడు తరాల నుండి మంచి అనుబంధం ఉందని అన్నారు. నారాలోకేష్‌బాబు తో కలిసి పాదయాత్రలో పాల్గోనడం అధృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నారాలోకేష్ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పన చేస్తు కొత్తకొత్త కంపెనీలను మన రాష్ట్రానికి తీసుకొని వస్తున్నారన్నారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధలుగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నారన్నారు. టిడిపి మండల్యాక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, వర్ధినేని మస్తాన్‌నాయుడు,పచ్చిపాల రామిరెడ్డి మమధు నాయుడు,చేరెడ్డి పద్మనాభరెడ్డి, సాని వెంకట రమణయ్య,శివుడు రాజాగౌడ్,వేడిచర్ల వెంకటంమణారెడ్డి, తిక్కవరపు శ్రీదర్‌రెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్ లక్ష్మయ్యయాదవ్, చిట్టిబాబు, తదితరులు పాల్గోన్నారు.

## మాజీ సిఎం ఇంటిలో ఈడి సోదాలు దారుణం



**కావలి, మే 28 ప్రభాతవార్త :** కేరళ మాజీ సిఎం సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు ఫినరస్ విజయ్ ఇంటిలో ఈడి సోదాలు జరపడం దారుణమని కావలి సిపిఎం నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు ఎస్.వెంకయ్య, జి.మదుసూదన్‌రావు, బి.క్రిష్ణయ్య తదితరులు మాట్లాడారు. ఈడి ఎన్‌పోర్సు మెంటు దాడి చేయడం అక్కడ సిపిపిం పార్టీని అప్రతిష్ట పాలు చేసేందుకేనని దాడులు చేయడం విచారకరమని తెలిపారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి అయిన తరువాత ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులు చేయడం ఇది అప్రజాస్వామికమని కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని కోరారు. ఇలాంటి సోధాలను ఆపాలని డిమాండ్ చేశారు.

## కృష్ణపట్నంలో హెచ్‌ఐవి నిర్ధారణ పరీక్షలు



**ముత్తుకూరు, మే 28, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలం, మిట్టపాలెం, కృష్ణపట్నం తదితర ప్రాంతాల్లో ఏపిఎస్ ఏసిఎస్, దిశా నెల్లూరు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మొబైల్ ఐసీటీసీ ద్వారా దిశా లెడ్ ఎస్ఎస్ఎంఏఎస్ సీసీ వారి ఆధ్వర్యంలో హెచ్ ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది సభ్యులుకి పరీక్షలు రక్త పరీక్షళు చేశారు. ఈ కార్యక్రమంలో మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ ఏవి.భానుకిరణ్, దిశా లెడ్ ఎస్ఎస్ఎంఏఎస్ సీసీ పీఎం బి.మనోజ్ కుమార్, ఏఎన్ఎం వి.సుధామణీ, ఒఆర్‌డబ్ల్యూ వి.ఝాన్సీ రాణి, పిఈ నాగజ్యోతి, తదితర సిబ్బందితో కలసి పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం



**ముత్తుకూరు, మే 28, ప్రభాతవార్త :** కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ముత్తుకూరులో షాది మంజిల్ వద్ద జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి శృతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగుజాతికి సగర్వకారకుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నాయకులతో కలసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2సంవత్సరాల కాలంలో ఎనలేని అభివృద్ధిని చేసి చూపడం జరిగిందన్నారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పరిపాలన కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలుగు యువత మండల అధ్యక్షులు రాగల శివకృష్ణ, సీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి, సర్వేపల్లి ఐటీడీపీ నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు హైవేపై ఘోర ప్రమాదం
### – బోల్తా పడిన టూరిస్ట్ బస్సు– పలువురికి తీవ్ర గాయాలు



**నెల్లూరు క్రైం, మే 28, ప్రభాతవార్త :** నెల్లూరు నగర పరిధిలో గురువారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చింతారెడ్డిపాళెం క్రాస్ రోడ్డు సమీపంలోని కలకత్తాచెన్నై జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న ఒక టూరిస్ట్ బస్సు ప్రమాదవశాత్తూ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు నుంచి నాగపట్నం వెళ్తుండగా ప్రమాదం సేకరించిన సమాచారం మేరకు ఈ బస్సు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నుండి తమిళనాడులోని నాగపట్నం వైపు వెళ్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 45 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 39 మంది వరకు ఈ ప్రమాదంలో గాయపడినట్లు సమాచారం. ఒక్కసారిగా బస్సు బోల్తా పడటంతో లోపల ఉన్న ప్రయాణికులు భయాందోళనలతో కేకలు వేశారు. ప్రమాదం జరిగిన వెంటనేస్థానిక ప్రజలు స్పందించి, క్షతగాత్రులను బస్సులోంచి బయటకు తీసేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, డ్రైవర్ నిద్రమత్తే కారణమా లేదా సాంకేతిక లోపమా అనే విషయాలపై నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపు తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.రూరల్ ఎమ్మెల్యే పరామర్శబస్సు ప్రమాద విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. గాయపడిన వారు పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గానికి చెందినవారు కావడంతో అక్కడ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో ఫోన్లో మాట్లాడి వీరి పరిస్థితి వివరించారు. వారికి దగ్గరుండి వైద్యసాహం అందజేసి క్షేమంగా పంపిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## రూ.19కోట్లతో షాహీ మసీదు నిర్మాణం
### – మొదటి విడత నిర్మాణం కోసం 8కోట్లతో టెండర్లు పిలిచాం
### – రొట్టెల పండుగ అనంతరం నిర్మాణ పనులు ప్రారంభిస్తాం – ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, మే28, ప్రభాతవార్త-వైద్యం :** బక్రీదు పండుగను పురస్కరించుకుని ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ బారా షహీద్ దర్గా ఈద్గా నందు నమాజ్ చదివారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీదు పండుగ అని, మనలో ఉన్న కోపం, గర్వం, అసూయలను ప్రతి మనిషి త్యాగం చేయాలని అన్నారు. 2014-19 టీడీపీ హయాంలో బారాషహీద్ దర్గానుఅద్భుతంగా ఆధునీకరించామని తెలిపారు. ఇప్పుడు బారా షహీద్ దర్గా ప్రాంగణంలో 19 కోట్లతో జీ+1 షాహి మసీదు నిర్మించబోతున్నామని తెలిపారు. మొదటి విడత నిర్మాణం కోసం 8 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచామని, రొట్టెల పండుగ అనంతరం నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. రెండో విడతలో జి+ప్లస్ వన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రులు లోకేష్, ఫరూక్, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. మసీదును అద్భుతంగా నిర్మిస్తామని, ప్రపంచ శాంతి కోసం రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని ప్రార్ధనలు చేశామని తెలిపారు. వారితో పాటు సమీ హుసేని, హయాత్ బాబా, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు



**వింజమూరు, మే28, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గ పరిశీలకులు కూనం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక వీఆర్ ఫంక్షన్ ప్లేజాలో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని వింజమూరు మండల వైసీపీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. కావున మండలంలోని వైసీపీ బీఎల్‌ఓలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయలని ఆయన కోరారు.

## పడుగుపాడులో ఛాయ్ విత్ జనసైనిక్



**కోవూరు, మే28 ప్రభాతవార్త :** ఛాయ్ విత్ జనసైనిక్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర జనసేన పార్టీ పిలుపుమేరకు కోవూరు మండలం పడుగుపాడులో గురువారం జనసేన ఐటీ విభాగం నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ జనసేన నేత గాదిరాజు జీవన్ కృష్ణ, జిల్లా ఐటీ కోఆర్డినేటర్ నక్కల శివకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆ ప్రాంతంలో ఛాయ్ తాగుతూ కార్యకర్తల సమస్యలను చర్చిస్తూ ఛాయ్ విత్ జనసైనిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నేత గాదిరాజు జీవన్ కృష్ణ మాట్లాడుతూ పార్టీ అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలను , ఆలోచనలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర జనసేన పార్టీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఐటీ కోఆర్డినేటర్ శివకృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని జనసైనికులతో వీరమహిళలతో కలిసి పార్టీ యొక్క సిద్ధాంతాలను, ఆలోచనలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకే ఛాయ్ విత్ జనసైనిక్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. జనసేన సభ్యత్వం నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో నమోదు చేశామని, దీనికి సహకరించిన జనసేన నేత గాదిరాజు జీవన్ కృష్ణకు, సమిష్టిగా కృషి చేసిన జనసైనికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చక్కా సోలంబాబు, సీహెచ్ సురేష్‌బాబు నియోజకవర్గ ఐటీ ఇన్‌చార్జి దిలీప్, సురేంద్ర, కళ్యాణ్, చైతన్య, సందీప్, వెంకటేశ్వర్లు, శరత్, అమరనాథ్, తనుష్ చంద్ర, పెద్ది తన్మయ్, పెద్ద సంఖ్యలో జనసైనికులు ఉన్నారు.

## నీటి సమస్యపై ప్రశ్నిస్తే బీసీ యువకుడిపై దాడి చేయడం దుర్మార్గం




**కావలి, మే 28 ప్రభాతవార్త :**మంచినీటి సమస్యపై కావలికి చెందిన ప్రజాప్రతినిధిని అడిగినందుకు ఓ బీసీ యువకునిపై దాడికి దిగడం అత్యంత విచారకరమని బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రబాకర్ మండిపడ్డారు. గురువారం పట్టణంలోని జర్నలిస్టుక్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బీసీ ఐక్యత భవన్ జిల్లా అధ్యక్షుడు దాసరి వెంకటేష్‌తో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రబాకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని గౌడ, సామాజిక వర్గానికి చెందిన యువకుడు తమ ఊరిలోని తాగునీటి సమసయపై స్థానిక ప్రజాప్రతినిధిని సంప్రదించగా ఆ ఆ ప్రతినిధి యువకునిపై చేయి చేసుకోవడం పత్రికల్లో చూశామన్నారు. బీసీల ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ఇలా దాడులకు తెగబడడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ ఘటనపై సిఎం చంద్రబాబు నాయుడు స్పందించి తక్షణమే విచారణ జరిపించాలని కోరారు. ఈ దాడి నిజమని తేలితే బీసీ సంఘాలన్నీ కలసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో వెన్నంటే నిలిచి గెలిపించిన బీసీలపై ఇలాంటి దౌర్జన్యాలు చేయడం బాదాకరమన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తి విచారణజరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే బాధితుడిని కలిసి పరామర్శిస్తామని తెలిపారు.

## బోగోలు మండలంలో మహానాడు వేడుకలు ఘనంగా వేడుకలు



**బిట్రగుంట మే 28 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గం బోగోలు మండలం ఎంకే ఫంక్షన్ హాల్లో క్లస్టర్ 8, 9లకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు.మహానాడు ప్రాంగణం మొత్తం పసుపు జెండాలు, పార్టీ నాయకుల చిత్రాలతో కళకళలాడింది. కార్యకర్తల నినాదాలతో సభ ప్రాంగణం మారుమోగింది.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీకి ఒక చరిత్ర అని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా మహానాడు నిలుస్తుందని అన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు.అలాగే బోగోలు మండలం మంగమూరు గ్రామానికి ఎంపీ నిధుల ద్వారా రూ.25 లక్షల వ్యయంతో మంచినీటి సదుపాయం కల్పిస్తామని ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించేలా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎంతో కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అలాంటి నాయకుడికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని ఎంపీ కోరారు.అనంతరం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహానాడు కార్యక్రమం పండగ వాతావరణంలో జరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు.మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి కేవలం ఒక సమావేశం మాత్రమే కాదని, పార్టీ ఆవిర్భావ లక్ష్యాలు, ప్రజా సంక్షేమ సిద్ధాంతాలను గుర్తు చేసే మహత్తర వేదిక అని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు.ప్రజల సంక్షేమమే టిడిపి ప్రధాన సిద్ధాంతమని, పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధే పార్టీ లక్ష్యమని అన్నారు. మహానాడు ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపడంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే దిశగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా బిట్రగుంట రైల్వే గేటు సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు శనివారం అధికారులను తీసుకువచ్చి చర్యలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.. టిడిపి కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అలాగే అల్లూరు రోడ్డుకు సంబంధించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు మాలపాటి నాగేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి చిలక పార్టీ వెంకటేశ్వర్లు, లేలపల్లి సుధీర్ కుమార్ తెలుగు యువత అధ్యక్షులు అన్నంగి ఆదిశేషయ్య ఐటిడీపీ అధ్యక్షులు గోచిపాతల సంజయ్, క్లస్టర్ ఇంచార్జిలు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన టిడిపి మహానాడు 2026



**రాపూరు, మే 28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 కార్యక్రమం రెండవ రోజైన గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగంతో ముగిసింది.రాపూరు క్లస్టర్ 3 పరిధిలో క్లస్టర్ కన్వీనర్ తిక్కమనేని ప్రసాద్ నాయుడు అధ్యక్షతన వెడుకగా జరిగింది.వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ప్రసాద్ నాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం రాపూరులోని షాది మంజిల్‌లో నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వరియ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపఠానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.తదుపరి మహానాడు లైవ్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరపై ఆన్‌లైన్ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. చివరిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగంతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో రాపూరు సొసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు కోటి నాయుడు, నాయకులు ఖాజా మోహిద్దిన్, నరేష్ నాయుడు, దందోలు బాలకృష్ణా రెడ్డి, బాలకృష్ణ, గోపి పలువురు పార్టీ బూత్ కన్వినర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**కావలి, మే 28 ప్రభాతవార్త :**స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా గురువారం కొండాపురం మండలం తూర్పు ఎర్రబల్లి గ్రామంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 52మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వారు శిబిరం నిర్వహించి రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, మాజీ జడ్పిటిసి దామమహేష్,, టెలికామ్ అడ్వైజరీ మెంబర్ తాడికొండ అనూషా, ఉప్పులూరి మాజీ సర్పంచ్ తిరుపతినాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు దామెర నాయడమ్మా, గ్రామ పారీట ప్రధాన కార్యదర్శి కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి, మోదేపల్లి శ్రీకాంత్, మారనేని వేణు, వేముల బాలక్రిష్ణ, చెన్నూబోయిన నరసింహారావు, గరిమెనపెంట సొసైటి అధ్యక్షులు అల్లిక మధు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా సత్కారాలు



**కావలి, మే 28 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైబ్రిడ్ మహనాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఏవీఎస్ కళ్యాణ మండపంలో గురువారం మూడవ క్లస్టర్‌కు సంబంధించిన అన్నదాత సుబ్రహ్మణ్యారావుతో కలిసి 20మంది టిడిపి సీనియర్ నాయకులను క్లస్టర్ ఇన్‌చార్జ్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, కోక్లస్టర్ ఇన్‌చార్జ్ అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తల ఆధ్వర్యంలో దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మూడవ క్లస్టర్ తొమ్మిది వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ



**కావలి, మే 28 ప్రభాతవార్త :** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి అండగా ఉండేందుకు తెలుగుదేశం పార్టీని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించారని టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర తెలిపారు. స్వర్గీయ ఎన్‌టిఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం స్తానిక వైకుంతాపురంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్థాపించిన బాటలోనే టిడిపి నడుస్తుందన్నారు. స్వర్గీయ ఎన్‌టిఆర్ పార్టీ స్థాపించిన నాటినుంచి తాను అదే పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ అనేక పదవులులు పొందడం జరిగిందని తెలిపారు. ఎన్‌టిఆర్ స్థాపించిన పార్టీ నేటికి అదే మార్గంలో నడుస్తూ ముందుకు వెలుతోందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో టిడిపికి సాటి లేరన్నారు. టిడిపి నేతలు మంచాల ప్రసాద్, మహేష్‌నాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, రాజాచౌదరి, అశోక్‌నాయుడు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కుటుంబంపై అభిమానమే నా ఆస్తి



**తోటపల్లి గూడూరు, మే 28, ప్రభాతవార్త :** మండలంలోని ఈదూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం కూచివాడపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కుటుంబ వీరాభిమాని తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై తనకు చిన్ననాటి నుంచి ప్రత్యేకమైన అభిమానం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా సీనియర్ నాయకులు టంగుటూరి పద్మనాభరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996లో వైఎస్ రాజారెడ్డి మరణం తర్వాత వైఎస్సార్ కుటుంబం గురించి తెలుసుకుని అప్పటి నుంచి ఆ కుటుంబ ంపై మరింత అభిమానం పెరిగిందన్నారు. జగన్‌ను ప్రత్యక్షంగా కలవాలని ఎన్నోసార్లు ప్రయత్నించినప్పటికీ అవకాశం రాలేదని చెప్పారు. తన అభిమానానికి గుర్తుగా జగన్ టోపీ, వైసీపీ గుర్తులతో బ్యాగులు, బైక్, ఫోన్ పౌచ్, ప్రత్యేక కళ్లజోడు వంటి వస్తువులను స్వయంగా తయారు చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం టంగుటూరి పద్మనాభరెడ్డి మాట్లాడుతూ అభిమాని కోరికను జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. జగన్‌ను ఒక్కసారి కలిసి ఫోటో దిగితే జీవితంలో పెద్ద కోరిక నెరవేరినట్టేనని ఆ అభిమాని భావోద్వేగంగా తెలిపారు.

## 44వ మహానాడులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**విడవలూరు, మే 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న 44వ మహానాడు సందర్భంగా గురువారం స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కోవూరు మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ పూండ్ల అచ్యుత్ రెడ్డి, ఈస్టర్న్ ఛానల్ డిస్ట్రిబ్యూట్ కమిటీ ఛైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, మండల పార్టీ ఇన్చార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏటూరు శ్రీహరి రెడ్డి, విడవలూరు సొసైటీ ఛైర్మన్ పొన్నలూరు పురంధర్ రెడ్డి ఆవుల వాసు, బెజవాడ మల్లేశ్వరి, గోవర్ధన్ రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, దూది విజయ రాఘవన్, చేవూరు రాంప్రసాద్, ఆవుల రవిచంద్ర, కొండూరు చినబాబు, మేడంగారి తిరుపతయ్య, బాబు, సున్నం పాపారావు, దిలీప్ కుమార్, తుళ్లూరు మాధవ్, రఘు, బద్దిపూడి సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలి



**కోట,మే 28 ప్రభాతవార్త :** ప్రజలంతా కుల మతాలకతీతంగా సోదర భావంతో మెలగాలని మత పెద్దలు సూచించారు. గురువారం బక్రీద్ పండగను పురస్కరించుకొని కోటలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. త్యాగం,భక్తికి ప్రతీక బక్రీద్ అని పేర్కొన్నారు. ఇస్లాం మతంలో బక్రీద్ అత్యంత పవిత్రమైన పర్వదినంగా కొనియాడుతూ..ఒకరికొకరి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ ప్రార్ధనల్లో జిల్లా తెదేపా మైనార్టీసెల్ అధ్యక్షులు షెక్.జలీల్ అహ్మద్, షంషద్దీన్,నౌషాద్ మెబిన్‌బాష, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



**అనంతసాగరం,మే28,ప్రభాతవార్త:**మండలంలోని ఉప్పలపాడులో తెలుగుదేశంపార్టీ నాయకులు , బూత్‌లెవల్ ఏజెంట్ వల్లూరు శ్రావణి ఆధ్వర్యంలో గురువారం టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు , టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ మహానాడు సంబరాలు



**ఇందుకూరుపేట, మే28, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు రెండో రోజు గురువారం అత్యంత కోలాహలంగా పండుగ వాతావరణంలో జరిగాయి. మండలంలోని రెండు వేర్వేరు క్లస్టర్ల పరిధిలో వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఏకొల్లు పవన్ రెడ్డి పర్యవేక్షణలో ఒక క్లస్టర్ వేడుకలు జరగ్గా.. జగదేవిపేటలో టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పొన్నెబోయిన చెంచు కిశోర్ యాదవ్ పర్యవేక్షణలో రెండో క్లస్టర్ మహానాడు వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. ఎన్టీఆర్ జయంతి వేడుకలు కేక్ కట్ చేసిన నాయకులు తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) జయంతిని పురస్కరించుకుని మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి ఏకగ్రీవ తీర్మానం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన యుగపురుషుడు ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును ప్రకటించాలని మహానాడు వేదికగా నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ మేరకు సభలో ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. డిజిటల్ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష వీక్షణం కార్యకర్తలకు, నాయకులకు మహానాడు ప్రసంగాలు స్పష్టంగా వినపడేలా కనిపించేలా ప్రతిక్లస్టర్ పరిధిలో ప్రత్యేకంగా భారీ డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. అధినేత ప్రసంగాలు, పార్టీ తీసుకున్న రాజకీయ,ఆర్థిక తీర్మానాలు వివరాలను ఈ స్క్రీన్ల ద్వారా కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. పార్టీ బలోపేతానికి,రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా క్షేత్ర స్థాయి క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమైంది. భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు ఈ కోలాహల వేడుకల్లో రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, గండవరం అమర్నాథ్‌రెడ్డి, గుండాల కృష్ణారెడ్డి, మునగాల రంగారావు, దాసరి విజయ కుమార్, అవ్వారు ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ ఇందుకూరుపేట మండలం బీసీ సెల్ అధ్యక్షులు మారు బోయిన జనార్ధన్ గౌడ్, పోతురాజు హేమంత్ తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు,చ తెలుగు యువత, బీసీ సెల్ ప్రతినిధులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన తాళ్ళపాక



**నెల్లూరు, మే 28, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నర్తకి సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్‌రెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తాళ్ళపాక దంపతులు రమేష్‌రెడ్డి, అనురాధలు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నటసార్వభౌముడిగా తెలుగుచలనచిత్ర రంగాన్ని మకుటంలేని మహారాజులా ఏలి, గ్రీకు శిల్పం లాంటి రూపంతో పురాణ పాత్రల్లో జీవించడం అన్నా అన్నా అనిఆర్తిగా కోట్ల మందితో పిలిపించుకోవటం.. తరాలు మారుతున్నా తరగని కీర్తి ఆరించటం.. తోటరాముడుగా మొదలయ్యి కోట రాముడుగా ఎదగటం, కలలోనే సాధ్యమయ్యే పనులని ఇలలో చేసి చూపించటం ఒక్క తారక రాముడికే చెల్లిందన్నారు. రాజకీయ అరంగేట్రం చేసి టీడీపీ పార్టీ పెట్టి నెలల వ్యవధిలోనే రాష్ట్ర పగ్గాలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో పేదల పెన్నిదిగా, మహిళా పక్షపాతిగా రామరాజ్యం స్థాపించారని కొనియాడారు. తాత ఎన్టీఆర్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మనవడు లోకేషన ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గల్లంతయిన ఇద్దరు మత్స్యకారుల కోసం ముమ్మరంగా గాలింపు

**బిట్రగుంట మే 28 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాటి చెట్ల పాలెం సముద్ర తీరాన బుధవారం వేకువ జామున రెండు నాటు పడవల్లో చేపల కోసం వెళ్లిన మత్స్యకారుల్లో నలుగురు గల్లంతు కాగా అందులో ఇరువురు బుధవారం పాతపాలెం వద్దవారి మృతదేహాలు లభ్యమైనాయి. మరో ఇరువురి కోసం గురువారం కూడా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ వారి ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో తీరప్రాంతంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## బోటు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

## మత్స్యకార కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ..



**బిట్రగుంట మే 28 ప్రభాతవార్త** బోగోలు మండలం తాటిచెట్లపాలెం సముద్ర తీరంలో జరిగిన విషాద బోటు ప్రమాదం స్థానికులను కలచివేసింది. బుధవారం తెల్లవారుజామున వేటకు వెళ్లిన మత్స్యకారుల తెప్ప సముద్రంలో బోల్తా పడటంతో అలిచర్ల బంగారుపాలెం గ్రామానికి చెందిన తుపిలి బాలమురళి (55), కోమారి గోవింద్ (44) మృతి చెందారు. వారి మృతదేహాలు పాతపాలెం సమీప తీర ప్రాంతంలో లభ్యమయ్యాయి. మరో ఇద్దరు మత్స్యకారులు పోలిసింగారి గణేష్, పోలిసింగారి రాజా గల్లంతుకాగా, వారి కోసం పోలీసులు, మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఘటన విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి వెంటనే కావలి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోస్టుమార్టం జరుగుతున్న సమయంలో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం గురువారం అలిచర్ల బంగారుపాలెం మృతుల గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలను పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ సముద్రంలో తెప్ప బోల్తా పడి ఇద్దరు మత్స్యకారులు మృతి చెందడం, మరో ఇద్దరు గల్లంతు కావడం అత్యంత విషాదకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతి చెందిన ప్రతి మత్స్యకారుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని ప్రకటించారు. గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. స్థానిక అధికారులు,టిడిపి నాయకులు, మత్స్యకారులు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

## 44 సంవత్సరాలుగా అభిమానాన్ని చాటుకుంటున్న ఎన్‌టిఆర్ వీరాభిమాని రమణయ్య



**బుచ్చి మే 28 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని చెన్నూరు రోడ్డులో చిన్న పిండిమిల్లు నడుపుకునే రమణయ్య ఎన్‌టిఆర్ వీరాభిమాని గత 44 సంవత్సరాలుగా ఎన్‌టిఆర్ జయంతిని పురస్కరించుకొని ఆయన జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.గురువారం జరిగిన ఎన్‌టిఆర్ జయంతిని టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి రమణయ్య ఇంటి వద్ద కేకుకట్ చేయించి ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి,రమణయ్య మాట్లాడుతు ఎన్‌టిఆర్‌కి భారతరత్న ఇవ్వాలని కోరారు.కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేతృత్వంలో కోవూరు నియ్జోకర్గంలో పార్టీని బలోపేతం చేస్తామని, స్దానిక సంస్దల ఎన్నికలలో ఘన విజయం సాధిస్తామని కోదండరామిరెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఒకరి కొకరు కేకును తినిపించుకుంటున్న దృశ్యాలు)



**కలిగిరి,మే28, ప్రభాతవార్త;** పార్టీ అధినేత నారా చంద్ర బబాబునాయుడు,యువనేత నారాలోకేష్ పిలుపు మేరకు ,ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు కలిగిరి మండలంలో రెండు రోజులు పాటు నిర్వ హించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం గురువారంతో ముగిసింది.రెడురోజులపాటు జరిగిన ఈ హైబ్రీడ్ మహానాడు కార్యక్రమానికి మండలంలోని 23పంచాయితీలనుండి క్లస్టర్ ఇన్చార్జీలు, కోఇన్చార్జీలు ,ఇతర అనుందసంగాల నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మాట్లాడుతూ ఈ మహానాడు కార్యక్రమం కార్యకర్తల్లో జోష్ నింపిందన్నారు. అంతేగాక పార్టీ పెద్దలు కార్యకర్తలు అర్ధమయ్యేరీతిలో పార్టీ సిద్ధాతాలు వివరించారని ఇది కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపిందన్నారు.ఇదేజోష్ కొనసాగితో రాబోవు ఎన్నికల్లో పార్టీకి తిరుగుండదన్నారు.పిలిచిన వెటనే ఇంత పెద్దఎత్తున కార్యక్రమానికి వచ్చి కార్యకమాన్ని విజయవంతం చేసిన పారీ పెద్దలకు,ముదుండి నడిపించిన యంఎల్ఏ కాకర్ల సురేష్‌కు,ఇతర నాయకులకు టిడిపి కుటుంభ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు పూసాల వెంగపనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కాకర్ల వెంకట్,క్లస్టర్ ఇన్చార్జీ కల్లూరి చంద్రమౌళి,రాష్ట కార్యనిర్వాహక కార్యదర్సి బొల్లినేని రామారావు,రాష్ట హౌసింగ్‌బోర్డు మాజీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి ,ప్రదాన కార్యదర్సి కొండల రావు,చీమల తాతయ్య,యం.క్రిష్ణజీవిరెడ్డి,కాకు మహేష్,సిహెచ్ సుబ్బారెడ్డి,గుడ్ల దొన రామయ్య,అంబటి శంకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కొడవలూరులో మహానాడు.. రచ్చరచ్చ



**కొడవలూరు,మే 28 ప్రభాతవార్త:** ఒకవైపు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు.. మరోవైపు మహానాడు ఉత్సాహం.. అంతా పండగ వాతావరణం నెలకొనాల్సిన వేళ,కొడవలూరు లో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. మహానాడు పేరుతో ఏర్పాటు చేసిన వేదికలు, వర్గ పోరుకు అడ్డాగా మారాయి. కొడవలూరు మండలం దామెగుంటలో జరిగిన హైబ్రిడ్ మహానాడు రెండో రోజు కార్యక్రమం ఏకంగా రచ్చకు దారితీసింది. వర్గాల మధ్య తలెత్తిన విభేదాలు చివరకు కుర్చీలు విసురుకునే స్థాయికి చేరుకోవడంతో కార్యకర్తలు, నాయకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

**– పదవుల కోసం పాకులాట.. సమన్వయం శూన్యం!** పార్టీ పటిష్టత కోసం, కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు నిర్వహించిన ఈ సమావేశాలు, నాయకుల అహంకారానికి, వర్గ విభేదాలకు నిదర్శనంగా మారాయి. సన్మానాలు, వేదికపై ఆహ్వానాల్లో ప్రొటోకాల్ విషయంలో తలెత్తిన వివాదాలు ఒక ఎత్తయితే, క్లస్టర్ల విభజనలో లోపాలు మరో ఎత్తు. ఏ గ్రామం నుంచి ఎవరు రావాలి? ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టాలి? అనే కనీస స్పష్టత లేకపోవడం, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ అరాచక పరిస్థితి తలెత్తిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**– ఆరితేరని నాయకులు.. ఆగం అవుతున్న క్యాడర్!** పదవులను దక్కించుకోవడంలో చూపే ఆసక్తి, క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలను ఏకం చేయడంలో నాయకులు చూపడం లేదు. గ్రామస్థాయిలో నాయకుల మధ్య సమన్వయం కుదిర్చే నాథుడు కరువవ్వడంతో, గ్రూపు రాజకీయాలు హద్దులు దాటుతున్నాయి. రామన్నపాలెం గ్రామంలో ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకల సమయంలోనే ముదిరిన విభేదాలు, సాయంత్రానికి దామేగుంటలో దాదాపు 'యుద్ధం'లా మారడంపై పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.ప్రజల్లోనూ చర్చనీయాంశం కోవూరు నియోజకవర్గంలో మొదటిసారిగా ఇటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అధిష్టానం శ్రమిస్తుంటే, స్థానిక నాయకులు మాత్రం తమ వర్గ పోరుతో పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సీనియర్ నాయకులు జోక్యం చేసుకుని, వర్గ పోరుకు చెక్ పెట్టకపోతే, వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఏమవుతుందోనని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పార్టీ హైకమాండ్ ఎలా స్పందిస్తుంది? బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? అనేది ఇప్పుడు నియోజకవర్గంలో వేడివేడి చర్చగా మారింది.

## వీఆర్‌ఏ కామయ్య మృతి కుటుంబానికి తహశీల్దార్ పరామర్శ



**కొడవలూరు, మే 28 ప్రభాతవార్త:** మండలంలోని ఆలూరుపాడు గ్రామానికి చెందిన వీఆర్‌ఏ బట్టేపాటి కామయ్య(60) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఫోన్ ద్వారా మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ రెవెన్యూ సేవల్లో బట్టేపాటి కామయ్య చేసిన సేవలు మరువలేనివని అధికారులు, గ్రామస్తులు పేర్కొన్నారు.

## రజకుల భూమికి రక్షణ కల్పించాలి

### 3ఎకరాల 85 సెంట్ల దోబీఘాట్ స్థలంపై ఆక్రమణ



**విడవలూరు, మే 28ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రజక సంఘ సభ్యులు తమ దోబీఘాట్ భూమికి శాశ్వత రక్షణ కల్పించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. గురువారం మలిదేవి కట్ట సమీపంలోని రజకులకు కేటాయించిన భూమి వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో రజక సంఘ సభ్యులు నేరెళ్ల బాలసుబ్రహ్మణ్యం, రవి, తుమ్మల విజయమ్మ మాట్లాడారు. గతంలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి హయాంలో, పాశం సుబ్బారామిరెడ్డి అధ్యక్షతన రజక సంఘానికి ప్రభుత్వం 7 ఎకరాల 83సెంట్ల భూమిని దోబీఘాట్ కోసం కేటాయించిందన్నారు. కాలక్రమేణా అందులో కొంత భూమి ఇతరుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, ప్రస్తుతం 3 ఎకరాల 85 సెంట్లు మాత్రమే మిగిలి ఉందని తెలిపారు. మిగిలిన భూమిని కూడా ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జాన్‌పేట గ్రామానికి చెందిన వ్యక్తి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించగా సంఘ సభ్యులు అడ్డుకున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేసి కంచె వేయాలని సూచించారని చెప్పారు. అనంతరం ఎంఆర్‌ఓ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి హద్దురాళ్లు పాతేందుకు భూమి వద్దకు తీసుకురాగా, వాటిని జాన్ పేటకి చెందిన ఓ వ్యక్తి ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుతం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, సంబంధిత వ్యక్తిపై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్, ఎంఆర్‌ఓ కార్యాలయాల్లో వివరాలు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. ప్రస్తుతం మిగిలి ఉన్న 3 ఎకరాల 85 సెంట్ల దోబీఘాట్ భూమికి శాశ్వత రక్షణ కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ను, అధికారులను రజక సంఘ సభ్యులు కోరారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



**గూడూరు, మే 28, ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీదు సందర్భంగా గూ దూరు పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు బక్రీద్ పండుగ విశిష్టతను మత పెద్దలు తెలియజేశారు అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభా కాంక్షలు తెలియజేసుకున్నారు.పెద్దల సమాధులను సందర్శించి వారిని స్మరించుకున్నారు ఏటువ ంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా గూ దూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## చేజర్లలో రెండో రోజు వైభవంగా మహానాడు వేడుకలు



**చేజర్ల, మే28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చేజర్లలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు వేడుకలు రెండో రోజు ఘనంగా, ఉత్సాహభరితంగా కొనసాగాయి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు మాట్లాడుతూ ఆయన తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రజా సేవకు కొత్త దారులు చూపించిన మహానేతగా ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి మహానాడు వేదికపై భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణాన్ని మార్మోగించారు. మహానాడు వేడుకల సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తరించాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరు గిరినాయుడు, పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టంతో నిర్మితమైన పార్టీ తెలుగుదేశం



**దగదర్తి, మే 28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా దగదర్తి మండలం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎక్కడ చూసినా పసుపుజెండాలు, భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు దర్శన మివ్వ డంతో మండలం మొత్తం టీడీపీ మయంగా మారింది. గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనగా, దగదర్తి మండలంలోని రెండవ రోజు మహానాడు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాకావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డప్పుల వాయిద్యాలు, నినాదాలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాని ఎగురవేసి ర్యాలీగా తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు చేరుకున్నారు. మధ్యలో కొంత మంది కార్యకర్తలు ఎమ్మెల్యేను భుజాలపై ఎత్తుకొని తమ అభిమానాన్ని చాటుకోగా, మరికొందరు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం పసుపు కండువాలతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అనేది కార్యకర్తల కష్టంతో నిర్మితమైన పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. దగదర్తి మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం చంద్రబాబునాయుడు ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. దగదర్తి గడ్డ టీడీపీ అడ్డా, ఇక్కడి నాయకులు, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా అని ఎమ్మెల్యే పేర్కొనగా కార్యకర్తలు భారీగా హర్షధ్వానాలు చేశారు. ప్రతి టీడీపీ నాయకుడు ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎన్ని రాజకీయ పరిస్థితులు ఎదురైనా దగదర్తి గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎప్పటికి రెపరెపలాడుతూనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని, వారి కష్టానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ దగదర్తి మండలంలో టీడీపీకి అపారమైన ప్రజాభిమానముందని, రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం నినాదాలు, హర్షధ్వానాలతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, వడ్డే శ్రీకాంత్ నాయుడు, మండల టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు మహిళా నాయకులు, యువత, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీకగా బక్రీద్



**కోవూరు, మే28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని మసీదులను విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈద్గాలో ప్రత్యేకంగా నమాజ్‌లు చేసి ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈ బక్రీద్ పర్వదినాన్ని ప్రశాం తమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకున్నామని పేర్కొన్నారు. త్యాగానికి ప్రతీక అయిన ఈ బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారని, ధర్మబద్దంగా మానవతాదృక్పదంతో , దైవభక్తితో సాటి మానవులను ఆదుకోవాలనే ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు అనంతరం బిక్షగాళ్లకు దానధర్మాలు చేశారు. ఇమామ్‌లు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతంగా జరిగిన రెండో రోజు మహానాడు



**ఉదయగిరి, మే28, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు రెండవ రోజు గురువారం అత్యంత ఘనంగానిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న హైబ్రిడ్ మహానాడు వేడుకలకు రెండవ రోజు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కనుల పండుగగా కార్యకర్తలు, అభిమానులు నాయకులు ఎంతో ఉత్సాహంగా మహానాడులో పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమంతో కార్యకర్తల్లో అభిమానుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నట్టు స్థానిక నాయకులు తెలిపారు. మహిళలకు పెద్దపీట వేస్తూ 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేయడం పట్ల ఉదయగిరి నియోజకవర్గంలోని మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులందరూ పార్టీ ప్రతిష్ఠ కోసం పని చేయాలని కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండాలని కార్యకర్తలే తెలుగుదేశంపార్టీకి బలమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, గ్రంధాలయ చైర్మన్‌శాంతకుమారి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, ఉదయగిరి మండల కన్వీనర్ యాదవ్ ముస్లిం మైనార్టీ నాయకులు రియాజ్, తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, మే28 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా దాసరరాజు హిమవతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల రాజా విక్రమ్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**కోవూరు, మే28 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలో ఏర్పాటు చేసి ఉన్న మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ సీనియర్ నాయకులు విన్నకోట రాధాకృష్ణ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల కోసమే పుట్టిందన్నారు. ఇటువంటి పార్టీని ఏర్పాటు చేసిన దివంగత నేత ఎన్టీఆర్ నేటికీ పేద ప్రజల హృదయాల్లో నిలిచిపోయి ఉన్నారన్నారు. ఆ మహనీయుని ఆశయాలను పాటిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లోక్ సాయి, ముస్లిం నేతలు, తదితరులు ఉన్నారు.

## రూరల్లో మహానాడు సందడి



**నెల్లూరు రూరల్, మే 28, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ క్లస్టర్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకురాలు కోటంరెడ్డి వైష్ణవి మాట్లాడుతూ మహానాడును విజయవంతం చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తున్న నాయకులు, కార్యకర్తల కృషి వల్లే మహానాడు పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఐక్యత, క్రమశిక్షణ, సేవా భావం మరోసారి ఈ మహానాడుతో స్పష్టమైందన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి వారి సేవలు ఎంతో కీలకమని తెలిపారు. అదేవిధంగా, శ్రీ నారా లోకేష్ గారు 2029 ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని కోటంరెడ్డి వైష్ణవి అభివర్ణించారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు రాజకీయాల్లో మరింత ముందుకు రావడానికి ఇది ఒక గొప్ప అవకాశమని అన్నారు. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.మహానాడు కార్యక్రమం మొత్తం పసుపు జెండాలతో కళకళలాడగా, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు, కార్యకర్తల ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## వినూత్న పథకాలకు ఆధ్యుడు దివంగత నేత ఎన్టీఆర్





**లేగుంటపాడ(కోవూరు,) మే28 ప్రభాతవార్త :** పేద వానికి వినూత్న పథకాలు అందించిన ఏకైక వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడులోని పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు గురువారం పండుగ వాతావరణంలో సాగింది. మాజీ ముఖ్యమంత్రి చిత్రపటానికి నేతలు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. సామాన్య ప్రజల కోసం వారి సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. మహిళలకు గౌరవ స్థానం కల్పించడం, బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున పథకాలు అందించడం ఆయనకే సాటి అన్నారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తూ వారిని నాయకత్వ స్థాయికి తీసుకెళ్లిన పార్టీగా తెలుగుదేశం గుర్తింపు పొందిందన్నారు. మహానేత ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యా శాఖ మంత్రి లోకేష్ ముందుకు సాగుతున్నారన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధిలో విజయపతాకాలు ఎగురవేస్తూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలోనే కోవూరు నియోజకవర్గాన్ని మహానాడులో ప్రథమ స్థానంలో ఉంచిన ఘనత కోవూరు నియోజకవర్గ టీడీపీకే దక్కిందన్నారు. ఇందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ పెంచలయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, జె. మదన్‌రెడ్డి, రాధాకృష్ణ, సూబ్బానాయుడు, శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఉమా, అమరావతి, తదితరులు ఉన్నారు.

## 29 నుండి క్రీడా పోటీలు..క్రీడా కారులకు టీ షర్టులు ఆవిష్కరణ



**గూడూరు, మే 28, ప్రభాతవార్త** గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం లో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులు, వాకర్స్ కొరకు అనేక వసతులు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేసిన సేవకు గుర్తుగా ఈ నెల 29వ తేదీ నుండి జూన్ నెల 2వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు వేగూరు రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని అశోక్ నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసం వద్ద ఎమ్మెల్యే క్రీడా పోటీల టీ షర్టులను విడుదల చేశారు. వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 50 లక్షల రూపాయలకు పైగా స్టేడియంలో అనేక వసతులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఏర్పాటు చేశారని దీనికి గుర్తుగా 29వ తేదీ నుండి రెండవ తేదీ వరకు హాకీ,వాలీబాల్, క్రికెట్, ఎమ్మెల్యే కప్పు పేరుతో పోటీలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల పోరాటమే రాక్షస పాలనకు విముక్తి





**కోవూరు, మే28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ ప్రతిష్ఠతకు నిరంతరం కృషి చేసిన 36 మంది సీనియర్ పార్టీ నాయకులకు హైబ్రిడ్ మహానాడు రెండవ రోజు సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో శాలువా, పుష్పమాలతో ఘనంగా సత్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల పోరాట ఫలితమే ఐదేళ్ల రాక్షస పాలనకు విముక్తి లభించిందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన సీనియర్ నాయకులకు సన్మానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీని ప్రారంభించడం జరిగిందన్నారు.ఇప్పటికీ ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన పథకాలు దేశమంతటా విస్తరించి ఉన్నాయన్నారు. మహిళలకు , బీసీలకు పెద్ద పీట వేసిన ఘనత టీడీపీదే అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ కొలువై ఉంటారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తి చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్‌యే అన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసేలా దృష్టి పెట్టారన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే ప్రభంజనం సృష్టించి తెలుగువారిని అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనదే అన్నారు. అనంతరం ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థాన చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి తాటిపర్తి విజయారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి కృష్ణారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, తెలుగు యువత అధ్యక్షుడు సాయి జశ్వంత్‌రెడ్డి, సాయి రెడ్డి, మధుసూదన్‌రావు, రమణారెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు టీడీపీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

### టిడిపి నాయకుడు తీగల సురేష్‌బాబు



**కోట,మే 28 ప్రభాతవార్త** మహిళలకు అన్నింటా ముందలని కృషి చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని కోటమండల క్లస్టర్ ఇన్చార్జ్ తీగలసురేష్‌బాబు అన్నారు. రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో భాగంగా ఆయన విలేకర్తుతో మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లో వచ్చారని తెలిపారు.తెలుగు ప్రజలందరి ఆకాంక్ష మేరకు ఆయనకు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని చరిత్ర ఉన్నంత వరకు తెలుగు వారి గుండెల్లో చిర స్థాయిగా మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు .పార్టీ పెట్టిన 9 నెల్లలోనే అధికారం చేజిక్కించుకోవటం చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కాలేదని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని పార్టీకి ఎన్టీఆర్ ఇచ్చిన సిద్ధాంతం శాశ్వతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. రు.2కేజీబియ్యం,రాష్ట్రానికి విశేష సేవలందించిన ఎన్టీఆర్‌కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.సామాన్య ప్రజలకు రాజకీయాల్లో అధికార పీఠం దక్కేలా చేసిన గొప్ప సంస్కరణవాది ఎన్టీఆర్ అని ప్రశంసించారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచె.. తెలుగు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి ప్రపంచ నలుమూలాల ఎదిగేలా చేశారన్నారు.

## సంక్షేమ పథకాల సారథి స్వర్గీయ ఎన్టీఆర్...

### మాజీ మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ ప్రభాకర్‌నాయుడు



**కావలి, మే 28 ప్రభాతవార్త :**తెలుగు ప్రజలకు ఎన్నో సంక్షేమ పతకాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన మహనీయులు టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని మాజీ మున్సిపల్ చైర్మెన్, ప్రజా వైద్యులు, డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు తెలిపారు. ఎన్‌టిఆర్ 103వ జయంతి వేడుకలు స్థానిక డాక్టర్ ప్రభా కర్‌నాయుడు ప్రజావైద్యశాల నందు స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ బాషా అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ యుగ, యుగానికి ఒక యుగ పురుషుడు జన్మిస్తారని అటువంటి కోవకు ఎన్‌టిఆర్ లాంటి వారు జన్మిస్తారని తెలిపారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పేద, బడుగు, బలహీన వర్గాల వారి కోసం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ప్రతి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ప్రజానాయకులు పద్మశ్రీ, భారతరత్న నందమూరి తారక రామారావును గుర్తించుకొని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఎస్‌కె.మస్తాన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎంపీ.ప్రసాద్‌రావు, రాయపాటి దిలీప్‌కుమార్, మొఘల్ సలీంబేగ్, నంది పాటి రమేష్, బ్రహ్మయ్య లోక్‌సత్తా మాల కొండారెడ్డి, ఘంటసాల రామచంద్రయ్య, గుంటూరి ఇజ్రాయిల్ షమీమ్‌బాషా, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే



**గూడూరు, మే 28, ప్రభాతవార్త** ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రజల ఆదరాభిమానాలతో ముఖ్యమంత్రిగా అన్న నందమూరి తారకరామారావు గెలుపొందారని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని ఐదో వార్డు, విఘ్నేశ్వరపురంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మహానాడు అబ్జర్వర్ లక్ష్మి ప్రసన్న పూలమాలవేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేకును కట్ చేసి అందరికీ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మహిళలను ఆర్థిక సామాజిక రాజకీయ పరంగా ముందుకు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆ మహనీయుడి జయంతి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని ఈ నెల 27వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మహానాడులో వర్చువల్‌గా లక్షలాది మంది నాయకులు, కార్యకర్తలు వీక్షించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటంబేడు శివకుమార్, వాటంబేడు హరికుమార్, ప్రణీత్ యాదవ్, ఓం, రవీందర్ రెడ్డి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.






## మహానాడులో తీర్మాన వెల్లువ

## - ఘనంగా చిలకూరులో మహానాడు వేడుకలు



**చిల్లకూరు, మే 28, ప్రభాతవార్త** స్థానిక చిల్లకూరు గ్రామంలో జాతీయ రహదారి పక్కన రోషన్ ఫంక్షన్ హాల్ నందు మహానాడు రెండో రోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కుమార్ ప్రముఖ పారిశ్రామికవేత్త కొండయ్యపాటి గంగా ప్రసాద్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103 జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ ఉన్న మహిళలను గుర్తించి వారిని ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.చిలుకూరు మండలంలో కనీస వసతులు చిల్లకూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం. నిర్మించాలని ఓడూరులో త్రాగునీటి అవసరాల ఫర్మెంటుగా ఏర్పాటు చేయాలని వరగలి క్రాస్ రోడ్ నుండి తమ్మినపట్నం వరకు తారు రోడ్డు నిర్మాణం, తొడుకుమాల గ్రామ పంచాయతీ వద్ద సాగర్ మాల్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అండర్ ప్రాస్ వంతెన నిర్మించాలని చింతవరం నుండి తూర్పు కనుపూర్ వరకు డబల్ రోడ్డు ఏర్పాటు చేయాలని, చింతవరంలో రైతులకు సాగునీరు అందించేందుకు పైప్లైన్లు ఏర్పాటు చేయాలని ఇటీవల మన్నెగుంట గ్రామపంచాయతీని పూర్తిగా రెవెన్యూ రికార్డులు తొలగించడం జరిగిందని ఇప్పుడు మరల ఆ గ్రామాన్ని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఉప్పుటేరు వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని, చింతవరం గ్రామంలో ఏర్పాటయి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 24 ఇంటు సెవెన్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆక్వా రైతులకు లింకు రోడ్లుకి గ్రావెల్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రసంగం ఆలకించడం జరిగింది తర్వాత సభ ప్రాంగణం ముందు బాణాసంచాలతో సంబరాలు చేసుకొని స్వీట్లు పంచు కున్నారు. మహానాడు కార్యక్రమానికి పరిశీలకు రాలుగా లక్ష్మి ప్రసన్న ప్రముఖ పారిశ్రామిక వేతనం తానంకినానాజీ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, నాయకులు పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిజ్జాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, చేవూరు నాగరాజు, చిట్టేటి నారాయణ, చకర యశ్వంత్, ఓడూరు సత్యనారాయణ రెడ్డి, ఉచ్చూరు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'సాగరం'లో పండుగలా మహానాడు



**అనంతసాగరం,మే28,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమాన్ని గురువారం రెండవరోజు మండల కేంద్రమైన అనంతసాగరంలోని నేషనల్ ఫంక్షన్ హాల్లో టిడిపి మండల కన్వీనర్ మెట్టుకూరు కృష్ణారెడ్డి , చిలకలమర్రిలో జిల్లా పార్లమెంట్ టిడిపి కార్యదర్శి మునగపాటి సునీత సుబ్బరాజు ఆధ్వర్యంలో పండుగలా జరిగింది. ఈసందర్భంగా తొలుత తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టుకూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పిన మహనీయుడని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళుఅని నమ్మి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అన్నారు. మునగపాటి సునీత సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం, పార్టీకార్యాచరణ రూపొందించడం, ప్రభుత్వ పనితీరును సమీక్షించడం, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం మహానాడు ప్రధాన లక్ష్యమన్నారు. మహానాడులో ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమం విజయవంతం చేసిన నాయకులకు , కార్యకర్తలకు ఈసందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పసుపు పండగ.. ఆనందం నిండుగా

### - రెండోరోజు అదే ఉత్సాహం



**కోట, మే 28 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ మహానాడు సంబరాల్లో కోటలో రెండోరోజు గురువారం అదే ఉత్సాహం కనిపించింది. డిజిటల్ వేదికగా జరుగుతున్న పసుపుపండగకు తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున హాజరై టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని ఎల్ఇడి తెరలపై వీక్షించారు. క్లస్టర్-8 షాదీమంజిల్‌లో, క్లస్టర్-9 ఎఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో వేడుకలు వైభవంగా జరు గుతున్నాయి. ఆయా క్లస్టర్లలోని నాయకులు, కార్యకర్తలు హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ 44 వసంతాల విశేషాలను ముఖ్య నేతలు తమ ప్రసంగాల్లో వివరించారు.

**తరలివచ్చిన కార్యకర్తలు** ప్రతి బూత్ నుంచి 10 మందిని ఆహ్వానించినా రెండుచోట్ల అంతకుమించి కార్యకర్తలు హాజరయ్యారు. హాజరైన వారికి మజ్జిగ, అల్పాహారం, భోజనాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలో రాముడు, కృష్ణుడిగా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజాసేవ కోసం సినీ రంగాన్ని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అహంకార రాజకీయాలకు ఎదురొడ్డి తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నాయకుడన్నారు. 202 సీట్లతో విజయం సాధించి ప్రాంతీయ పార్టీలకు కొత్త దారి చూపిన నాయకుడని కొనియాడారు. రైతుల కోసం భూమి శిస్తు రద్దు చేసి సంక్షేమ పాలనకు నాంది పలికారన్నారు. పేదలు, రైతులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే ఎన్టీఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించి మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్నిఅభివృద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ యువత కోసం యువగళం పాదయాత్ర చేసి ప్రజల్లో నమ్మకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. పార్టీ పరిశీలకులు శివకోటారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, తీగల సురేష్‌బాబు, మధుయాదవ్, చెంగల్‌రావు, చల్లాసురేష్, రఘురామ్, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, మేకల శ్రీనివాసులు, చల్లా కృష్ణ, బాలసుబ్రహ్మణ్యం, మస్తాన్‌బాషా, జితేంద్రరెడ్డి, సిద్ధపరెడ్డి పోలమ్మ, సుహాసిని, చిన్నయ్య, అన్నం రఘురామయ్య, వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్లస్టర్ 8లో జరిగిన కార్యక్రమంలో పాదర్తి కోటేశ్వరరెడ్డి 23 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

## మహానాడు విజయంతో నెల్లూరు రూరల్‌లో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం

### ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 28 ప్రభాతవార్త :** మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీకు టుంబ సభ్యునికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హృదయపూర్వకధన్యవాదాలు తెలిపారు. మార్కాపురంలో జరిగిన మహానాడు కార్యక్ర మానికి అబ్జర్వర్‌గా రెండు రోజులపాటు బాధ్యతలు నిర్వర్తించి విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం సాయంత్రం నెల్లూరు చేరుకున్న ఆయన, వెంటనే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో సుడిగాలి పర్యటన చేపట్టారు. గత 11 ఏళ్లుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో పూర్తిస్థాయిలో మమేకమై పనిచేస్తున్న కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వైసిపి నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ నెల్లూరు రూరల్‌లో టిడిపి విజయానికి పునాదులు వేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా అధికార పార్టీకి దూరంగా ఉన్న 18 నెలల కాలంలో కూడా టిడిపి బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు. మహానాడు నిర్వహణ బాధ్యతలతో మార్కాపురంలో పూర్తిగా నిమగ్నమై ఉండటంతో తొలి రోజు నెల్లూరు రూరల్‌లో అందుబాటులో లేకపోయిన గిరిధర్ రెడ్డి, రెండో రోజు సాయంత్రం నుంచి నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్లలో పర్యటిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీయంగా అభినందించారు. క్లస్టర్ వారీగా జరిగిన మహానాడు కార్యక్రమాల్లో పాల్గొని కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం ఇవ్వడం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కోక్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ రాజకీయ పార్టీలకు టీడీపీ ఆదర్శం : కోటంరెడ్డి వైష్ణవి



**నెల్లూరు రూరల్, మే 28 ప్రభాతవార్త :** 2029 ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో 33% శాతం మహిళలకు కేటాయిస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని కోటంరెడ్డి వైష్ణవి పేర్కొన్నారు. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 12 మహానాడు క్లస్టర్లను వ్యక్తిగతంగా పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు మహానాడును పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారని అభినందించారు. మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా గౌరవం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆమె స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చంద్రబాబు నాయుడు విజన్ దేశ రాజకీయాలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలిచాయని వైష్ణవి అన్నారు. అదే విధంగా నారా లోకేష్ తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ తీర్మానం కూడా దేశ రాజకీయాలకు కొత్త దిశను చూపించే నిర్ణయంగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ టీడీపీ తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీస్తాయని ఆమె పేర్కొన్నారు.

## లేబూరులో కిడ్నాప్ కలకలం

### నలుగురు చిన్నారుల అపహరణకు యత్నం
### - ఐదుగురు మహిళా కిడ్నాపర్లు గుర్తింపు..
### ఇద్దరిపై పాత కేసులు ఉన్నట్లు పోలీసుల వెల్లడి



**ఇందుకూరుపేట, మే28, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం లేబూరు గ్రామంలో గురువారం భారీ కలకం రేగింది. గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులను ఒక మహిళా ముఠా అపహరించేందు కు(కిడ్నాప్) యత్నించడం తీవ్ర సంచల నంగా మారింది. స్థానికులు సమయ స్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటన వివరాల్లోకి వెళ్తే.. గురువారం రోజున లేబూరు గ్రామంలో నలుగురు చిన్నారులు ఆడుకుంటుండగా, ఐదుగురు గుర్తు తెలియని మహిళలు వారి వద్దకు చేరి అపహరించేందుకు ప్రయత్నిం చారు. చిన్నారుల కదలికలపై, ఆ మహిళల ప్రవర్తనపై అనుమానం వచ్చిన స్థానికులు తక్షణమే అప్రమత్తమయ్యారు. కిడ్నాపర్ల ప్లాన్‌ను తిప్పికొట్టి, చిన్నారులను వారి చొరవతో సురక్షితంగా రక్షించారు.

**గ్రామస్తుల ఆగ్రహం– పోలీసుల దర్యాప్తు:** చిన్నారులను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించిన ఐదుగురు మహిళా నిందితులపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, వారికి అక్కడికక్కడే దేహశుద్ధి చేశారు. అనంతరం ఈ ఘటనపై ఇందుకూరుపేట పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా, గ్రామస్తులు నిందితులను పోలీసులకు అప్పగించారు.

**ఇద్దరిపై పాత కిడ్నాప్ కేసులు:** నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. పట్టుబడిన ఐదుగురు మహిళాకిడ్నాపర్లలో ఇద్దరిపై ఇప్పటికే పాత కిడ్నాప్ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఈ ముఠా వెనుక ఉన్న అసలు సూత్రదారులు ఎవరు..? చిన్నారులను ఎక్క డికి తరలిం చేందుకు ప్లాన్ చేశా రు..? అనే కోణంలో పోలీసు లు కేసు నమోదు చేసి ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనతో లేబూరు గ్రామ ప్రజలు ఒక్క సారిగా భయాందోళనకు గురయ్యారు.

